JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 327 16 గురువారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# కరీంనగర్ కార్పొరేషన్ లో

## మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులు




కరీంనగర్ నగరపాలక సంస్థ లో మహిళా ఉద్యోగులపై అనేక విధాలుగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారు. ఇటీవల కాలంలో భర్త చనిపోయి పుట్టాడు దుఃఖంతో ఉన్న మహిళా తన భర్త ఉద్యోగం నగరపాలక సంస్థలో రావడంతో దుఃఖంతో భర్త ఉద్యోగం చేస్తున్న మహిళలను కరీంనగర్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు భర్త చనిపోయాడు అని గమనించి ఆమెను లైంగికంగా వేధింపులకు గురి చేయడం మొదలుపెట్టారు. కొంతకాలంగా ఉద్యోగం చేస్తున్న మహిళను ఎలాగైనా లొంగ తీసుకోవాలనే ఉద్దేశంతో ఒకరు కాదు ఇద్దరు ఉద్యోగులు ఏకంగా మహిళపై లైంగిక వేధింపులు మొదలుపెట్టారు. ఏకంగా ఆఫీసులోనే ఆమెపై అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు బయటకి రావాలని ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఆమె బయటికి రాకపోతే ఈ ఉద్యోగం పోతుందని బెదిరింపులకు గురి చేస్తున్నారు . తోడు లేని మహిళను ఊరు చివర ప్రాంతంలోకి రావాలని తమతో గడపాలని లేనిచో ఉద్యోగం ఊడుతుందని అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారు కార్పొరేషన్ పరిధిలో సర్ విధుల్లో ఉన్న మహిళలను కంప్యూటర్ విధులు చేస్తున్నా ఇద్దరు వ్యక్తులు ఒకరిని కాదని ఒకరు ఆమెకు ఫోన్ చేసి రావాలని కలవకుంటే ఈ ఉద్యోగం ఊడుతుందని వేధింపులకు గురి చేస్తున్నారు. ఎలాగైనా రావాలని హుకుం జారీ చేసి తమ లైంగిక వంచను తీర్చాలని ఆపరేటర్లు బెదిరింపులకు గురి చేస్తున్నారు. దీనితో విసుగు చెందిన మహిళ గతంలో ఓ మహిళ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసింది అయితే డిప్యూటీ కమిషనర్ ఇరువురిని పిలిచి మందలించి వదిలేయడంతో ఇంకా రెచ్చిపోయిన ఆపరేటర్లు నువ్వు ఎవరికి చెప్పినా ఏమి కాదని ఎలాగైనా కోరిక తీర్చాలని తీవ్ర బెదిరింపులకు పాల్పడడంతో ఇటీవల కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ కు మహిళా ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది.






## విద్యా వ్యాపారం చేస్తున్న జ్యోతిష్మతి కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లాలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరం నూతనంగా చేరే బీటెక్ విద్యార్థులకు సంవత్సరానికి 18000, నాలుగు సంవత్సరాలకు 72,000 స్కాలర్షిప్ ఆఫర్లు చెక్ ఇస్తూ విద్య వ్యాపారం చేస్తున్నారని వెంటనే జ్యోతిష్మతి కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు హైదరాబాద్ లోని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి కి ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లాలో కళాశాల వారు ఎప్సెట్ ద్వారా 2026-27 సంవత్సరానికి మా కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం ఏ గ్రూపులో అయినా చేరితే మా శాలిని విద్యాసంస్థల ట్రస్ట్ ద్వారా అడ్మిషన్ తీసుకున్నాక వెంటనే పది నిమిషాలలో సంవత్సరానికి 18000 చొప్పున నాలుగు సంవత్సరాలు కలిపి 72,000 ఇవ్వబడును అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలా బహిరంగంగా ఆఫర్ల పేరుతో ముందు చెక్కులు ఇచ్చి అడ్మిషన్లు చేపిస్తూ కళాశాల చేరిన తర్వాత ఫీజులో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇలా ఆఫర్లతో విద్యార్థులకు చెక్కులు ఇచ్చే బదులు ఆ కళాశాలలో ఉన్నత విద్యాశాఖ నిర్ణయించిన ఫీజులను తగ్గించి ఫీజులు వసూలు చేయాలి . కానీ ఇలా ఆఫర్లతో చెక్కులు ఇవ్వడం విద్యా వ్యాపారం చేయడమేనని, అంతేకాకుండా ఇతర లైబ్రరీ, ల్యాబ్ ఇంకా అనేక రకాల ఫీజులతో విద్యార్థులను ఫీజుల దోపిడీ చేసే అవకాశం ఉంది కాబట్టి వెంటనే జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి విద్యార్థి ఫీజుల వసూళ్లపై విచారణ జరిపించాలని, అడ్మిషన్ ఆఫర్లు ఇస్తున్న పై కళాశాలపై చర్యలు తీసుకోవాలనీ మచ్చ రమేష్ డిమాండ్ చేశారు.

## మాకు రాజకీయప్రయోజనాలు ముఖ్యం కాదు ..

## తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యం

### మాజీ ఎంపీ బి .వినోద్ కుమార్




ఎల్ నినో ప్రభావం పై అంతటా చర్చ జరుగుతోంది .రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తామని సీఎం ,మంత్రులు ప్రమాణం చేస్తారు దాన్ని ఉల్లంఘిస్తున్నారు .దురదృష్టశావత్తూ సీఎం ద్వేషం పెంచుకుంటున్నారు .డిసెంబర్ 11 ,2024 నాదు ఇదే వేదిక నుంచి డ్యామ్ సేఫ్టీ యాక్ట్ గురించీ చెప్పా .అది నియంత్రించే సంస్థకాదు సలహాలు ఇచ్చే సంస్థ .16 నెలల క్రితం ఎన్డీ ఎస్ ఏ రిపోర్టు ఇచ్చింది .దాంట్లో యాజమాని రాష్ట్రప్రభుత్వమే అని చెప్పింది .బీజేపీ కాంగ్రెస్ లు కుమ్మక్కై ఎన్ డి ఎస్ ఏ రిపోర్టు ను తయారు చేశాయి .నీళ్లు అనేది రాష్ట్రం సబ్జెక్టు .కేవలం ద్వేష పూరిత రాజకీయాల్లో భాగంగానే రేవంత్ రెడ్డి ఎన్డీఎస్ ఏ రిపోర్టు ను సాకుగా చూపుతున్నారు .ఎన్ డీ ఎస్ ఏ రిపోర్టు అమలు చేయడం తప్పని సరి కాదు .మొత్తం పోలవరం డ్యామేజ్ 9 600 .15 కోట్లు .దాదాపు పదివేల కోట్లు కేంద్రం రిపేర్ కు పోలవరం అథారిటీ కి ఇచ్చింది .ఇక్కడ ఎన్ డీ ఎస్ ఏ ఎందుకు రాలేదు ?ఎన్ డీ ఎస్ ఏ కు 20 మంది సిబ్బంది కూడా లేరు .బిజెపి ప్రభుత్వం చైర్మన్ ను తప్ప సభ్యులను ఇంకా నియమించలేదు.సీఎం రేవంత్ ,మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో ఉంటే ఎన్ డీ ఎస్ ఏ వ్యవహారం పై కేంద్రం తో మాట్లాడుతారు అనుకున్నా .కానీ అలా జరగలేదు .అందుకే ఈ ప్రెస్ మీట్ పెడుతున్నా .ఎల్ నినో ప్రభావం తో వర్షాలు పడకపోతే హైదరాబాద్ లో మొహం కడుక్కోవడానికి నీళ్లు కూడా ఉండవు .కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయమని మొత్తుకున్నాం .ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.ఇపుడు నీళ్లు లిఫ్ట్ చేద్దామన్న నీళ్లు లేవు ..చంద్రబాబుకు జగన్ కు పాముకు ముంగీస కు ఉన్న పగ ఉన్నా ..పోలవరం పై విమర్శలు చేసుకోలేదు.పది సార్లు పోలవరం నిర్మాణము లో తప్పిదాలు జరిగినా చంద్రబాబు జగన్ లు ఒకరికొకరు తప్పుపట్టుకోలేదు .రేవంత్ రెడ్డి పోలవరం పై అక్కడి నేతలు ప్రదర్శిస్తున్న విజ్ఞతను ఇక్కడ ప్రదర్శించాలి .ఎన్నికలకు చివరి సంవత్సరం లో రాజకీయాలు చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు .సంతోషం .ఆ మాటకు కట్టుబడి ఉండి ద్వేష రహిత పాలన చేయాలి .కాళేశ్వరం కూలిపోయిందని ఎన్ని రోజులు మాట్లాడతారు .రైతులకు అన్ని విషయాలు తెలిసి పోయాయి .ఇక మీ అబద్ధాలు నమ్మరు .ఇప్పటికైనా ఎన్ డి ఎస్ ఏ ను బూచీ గా చూపడం మాని మేడిగడ్డ కన్నెపల్లి నుంచి ఎపుడు నీళ్లు ఉంటె అపుడు లిఫ్ట్ చేసుకోవాలి .కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కు అనివార్యం .కేసీఆర్ అన్నీ ఆలోచించే కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించారు .మాకు రాజకీయప్రయోజనాలు ముఖ్యం కాదు ..తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యం .రేవంత్ రెడ్డి తాను చేసిన ప్రమాణాన్ని పాలనలో పాటించాలి .ప్రెస్ మీట్ లో బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



రుబిన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రీరామ్ సురేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# చెత్తలో బతుకుతున్నాం

## ఈటల రాజేందర్



**జనసైన్యం సిటి**

మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గారిని కలిసిన జవహర్ నగర్ డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా పనిచేస్తున్న అఖిలపక్ష నేతలు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు.జవహర్ నగర్ డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా జరుగుతున ఆందోళనకు ఈటలను నాయకత్వం వహించాలని కోరారు. 20 ఏళ్ల నుండి చెత్తలో బ్రతుకుతున్నాం. పార్టీలకు అతీతంగా మీ నాయకత్వం కోరుకుంటున్నాం. మమ్ముల్ని పోలీస్ స్టేషన్లో పెట్టినప్పుడు వచ్చి మాకు సంఘీభావం తెలిపినందుకు మీకు కృతజ్ఞతలు. మా ప్రజలను కాపాడాల్సింది మీరే. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు డంప్ యార్డ్ తీసేస్తామని హామీ ఇచ్చారు కానీ చేయలేదని పలువరు మాట్లాడారు.

ఈటల రాజేందర్ మాట్లాడుతూ:

పార్టీలు జెండాలు పక్కన పెట్టి మీరంతా ముందుకు వచ్చారు. మీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. డంప్ యార్డుకు వ్యతిరేకంగా నిరంతరం నేను కొట్లాడుతున్నా. డంప్ యార్డ్ చుట్టూ ఉన్నవాళ్ళు నిరుపేదలు. తెలంగాణ పల్లెలు వదిలిపెట్టి వచ్చినవారున్నారు. సీఎంను కలసినప్పుడు పరిష్కారం చేద్దాం అన్నారు. కరెంటు ఉత్పత్తి చేస్తాం అన్నారు. గతవారం మున్సిపల్ కమీషనర్ తో మాటాడిన.. రాసుకున్న అగ్రిమెంట్ ప్రకారం అన్నీ అమలయ్యేలా చూడమని చెప్పా. అవి అమలు కాలేదు కాబట్టే డంప్ యార్డ్ చుట్టూ విషవలయంగా మారింది. మూసీ కంటే అధ్వాన్నంగా మారింది. నేను కోట్లాడడం మొదలు పెడితే వెనక్కు పోయేవాన్ని కాదు. మీలో ఒకనిగా నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్న. ధర్మం న్యాయం కోసం ఆకాశమే హద్దుగా కోట్లాడే తత్వం నాది.

పదవులు ఉంటాయి పోతాయి, మనం చేసే పని నిలిచిపోతుంది. పాలకులకు ప్రజల బాధల వినే సమయం లేదు. జేఏసీ వాళ్ళు పిలుపు ఇవ్వగానే అందరినీ అరెస్ట్ చేశారు. సమస్యకు అరెస్టులు పరిష్కారం కాదు. నా ఒక్కడి మీద 200 కేసులు ఉన్నాయి. ఉద్యమాలు కొత్త కాదు.. కేసులు, జైళ్లు కొత్త కాదు. ఎక్కడ తగులబెట్టాల్సిన అవసరం లేదు. ప్రజాశక్తి ముందు ఎవరు పెద్ద వారు కాదు. జవహర్ నగర్ డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా ఉద్యమానికి రూపకల్పన చేద్దాం. అక్కడి నుండి తొలగించే వరకు ఆగేది లేదు. భయపడే వాళ్లను భయపెడతారు. మనం భయపడాల్సిన అవసరం లేదు. రేవంత్ మీరు దీనికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో కేసు వేశావు.. ప్రశ్నించే గొంతుక అన్నావు.. నువ్వే పరిష్కారం చేసే స్థానంలో ఉన్నావు. పరిష్కారం చెయ్యి తాత్సారం చేయకండి. నేను పార్లమెంటు కూడా ఈ అంశంపై మాట్లాడుతా. ఈ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు నేను మీ వెంటే ఉంటాను అని ఈటల రాజేందర్ వచ్చిన వారికి భరోసా ఇచ్చారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**జనసైన్యం సిటి**

పేద, దళిత, గిరిజన విద్యార్థుల విద్యాభవిష్యత్తును తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ఒక్క విద్యార్థి కూడా గురుకుల విద్యకు దూరం కాకుండా అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో, ఆ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు మరింత మానవీయ దృక్పథంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

బుధవారం హైదరాబాద్‌లోని డీఎస్సీ భవన్‌లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (TGSWREIS) కార్యాలయాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తమ పిల్లలకు గురుకులాల్లో ప్రవేశాలు కల్పించాలని వచ్చిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుంచి మంత్రి స్వయంగా వినతిపత్రాలు స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను ఓపికగా వింటూ వారి కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు, పిల్లల చదువుపై ఉన్న ఆశయాలను అడిగి తెలుసుకున్నారు.దూర ప్రాంతాలు, మారుమూల గ్రామాల నుంచి వచ్చిన పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలకు సమీప జిల్లాల్లో సీట్లు కేటాయించాలని, ఇతర జిల్లాల్లో చదివించడం వల్ల రవాణా, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రికి వివరించారు. వారి సమస్యలను విన్న మంత్రి స్పందిస్తూ, పేద కుటుంబాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు సాధ్యమైనంత మేరకు వారికి అనుకూలమైన జిల్లాల్లో సీట్లు కేటాయించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రటరీ (అడ్మినిస్ట్రేషన్) శ్రీ సక్రు నాయక్కు మంత్రి పలు కీలక సూచనలు చేశారు. సీట్ల కేటాయింపు ప్రక్రియలో పారదర్శకత, మానవీయ దృక్పథం, విద్యార్థుల సంక్షేమం ప్రధాన ప్రమాణాలుగా ఉండాలని, ప్రతి అర్జీని నిబంధనల పరిధిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలని ఆదేశించారు.

అలాగే మారుమూల గ్రామాలు, దూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చే తల్లిదండ్రులు, సంరక్షకులు, బంధువులతో అధికారులు, సిబ్బంది అత్యంత మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. వారికి స్పష్టమైన సమాచారం అందిస్తూ, అవసరమైన మార్గదర్శకత్వం ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురి చేయరాదని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి దళిత, గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ భారీ స్థాయిలో నిధులు కేటాయించి గురుకుల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్న సమయంలో, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం లేదా అలసత్వానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ లక్ష్యాలను ప్రతి అధికారి తన బాధ్యతగా భావించి పనిచేయాలని, ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, ఆధునిక మౌలిక వసతులు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆ లక్ష్యాల సాధనలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

గురుకులాల్లో ప్రవేశాల కోసం వచ్చిన తల్లిదండ్రులు తమ సమస్యలను స్వయంగా విని వెంటనే స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు మంత్రి చూపుతున్న చొరవను వారు అభినందించారు.

చివరగా మంత్రి. అడ్లూరి మాట్లాడుతూ..., “పేద విద్యార్థి చదువు ఆగకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేలా అవసరమైన ప్రతి సహాయాన్ని ప్రజా ప్రభుత్వం అందిస్తుంది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు కూడా అదే నిబద్ధతతో పనిచేయాలి” అని స్పష్టం చేశారు.

## గ్రామ పంచాయతీ ల కరెంట్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలి

### అంతకపేట సర్పంచ్ కొయ్యడ సృజన్ కుమార్



**జనసైన్యం సిటి**

గత రెండు సంవత్సరాలకు సంబిందించిన గ్రామ పంచాయతీ ల కరెంట్ బిల్లులు 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇప్పుడు కేంద్రం నుండి గ్రామ పంచాయతీలకు 15 వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన నిధులు గత సర్పంచ్ ల, కార్యదర్శుల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి సరి పోవడం లేదని, గ్రామ పరి పాలనకు ఇబ్బందిగా మారిందని ఈ పరిస్థితుల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పెండింగ్ లో ఉన్న కరెంట్ బిల్లులను మమ్మల్ని కట్టుమనడమంటే పాలనకు ఇబ్బంది కలిగించడమే నని, ఒక్కో గ్రామ పంచాయతీ కి 40 నుండి 50 లక్షల వరకు కరెంట్ బిల్లులు వచ్చాయని ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు కూడా ఉచిత విద్యుత్ అందించాలని సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జనసైన్యం సిటి**

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారి ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి రాజ్ కుమార్ గారి పర్యవేక్షణ లో గోవు ప్రసవం ఇట్టి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ముఖ్య గమనిక జమ్మికుంట పట్టణంలోని కొంతమంది గోవుల యజమానులు తమ ఆవులను రోడ్లపై వదిలివేస్తుండటంతో రోడ్లపైనే ప్రసవాలు జరగడం, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి.ఇప్పటివరకు జమ్మికుంట మున్సిపాలిటీ, పశుసంవర్ధక శాఖ వెటర్నరీ వైద్యుల ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమంలో భాగంగా రోడ్లపై ఉన్న నాలుగు గోవులకు సురక్షితంగా ప్రసవాలు నిర్వహించడం జరిగింది. ఇలాంటి పరిస్థితులు ఎంతో బాధాకరమైనవి.అందువల్ల గోవుల యజమానులందరూ 7 రోజులలోపు తమ ఆవులను తప్పనిసరిగా తీసుకెళ్లి సంరక్షించుకోవాలని ఆదేశించడమైనది లేనిపక్షంలో రోడ్లపై గోవులను వదిలివేసే యజమానులపై మున్సిపల్ చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు కూడా విధించబడతాయి తెలిపారు..

## ఆదరణ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు కంపాక్స్ బాక్సులు పంపిణీ.




**జనసైన్యం సిటి**

ఆదరణ సేవా సమితి ఆధ్వర్యంలో జ్యోతి నగర్ వాడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు కంపాస్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాలప్రధానోపాధ్యాయురాలు మంజుల పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవి మాట్లాడుతూ ఆదరణ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్కులను బ్యాగులను పెన్నులను కంపాక్స్ బాక్సును అందించడం జరుగుతుంది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ప్రోత్సాహకంగా బుక్కులు పెన్నులు కంపాస్ బాక్సును అందించుటకు జ్యోతి నగర్ ప్రాథమిక పాఠశాలకు రావడం జరిగింది. ఇటువంటి ప్రాథమిక అవసరాలను విద్యార్థులకు తీర్చడం ద్వారా వారు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగడానికి తోడ్పడుతుంది అనే ఉద్దేశంతో ఆదరణ సేవా సమితి అనేక కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పడాల శ్రీజ గారు మాట్లాడుతూ ఆదరణ సేవా సమితి చేస్తున్నటువంటి కార్యక్రమాలు విద్యార్థుల తో పాటు అనేకమంది పేద వాళ్లకు ఉపయోగకరంగా ఉన్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులుఅశ్విన్,ఆదిత్య పాల్గొనడం జరిగింది.

# భవిష్యత్తు తరాలను శాసించనున్న కృత్రిమ మేధ

**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి**

### (16 జూలై "కృత్రిమ మేధ ప్రశంస దినోత్సవం" సందర్భంగా)



ఒక ఎలక్ట్రానిక్ ఉపకరణం మానవున్ని అనుకరించడం, నేర్చుకోవడం, నిర్ణయాలను తీసుకోవడం లాంటి విధులను నిర్వహించడాన్ని "కృత్రిమ మేధ (ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)" అని చెప్పవచ్చు. నేడు ఏఐ రంగం ఒక టెక్నాలజీ అభివృద్ధే కాదని, రానున్న తరాల మానవ జీవితాలను విప్లవాత్మకంగా ప్రభావితం చేయనుందని తెలుసుకోవాలి. గత కొన్ని దశాబ్దాలుగా ఏఐ ప్రారంభ స్థాయి నుంచి నేడు భాషలను తర్జుమా చేయడం, ముఖాలను గుర్తించడం, వేలి ముద్రలకు పసిగట్టడం, వాహానాలను ప్రోగ్రామింగ్‌కు అనుగుణంగా ఆటోమెటిక్‌గా నడపడం, రోగాలను నిర్ధారణ చేయడం, చికిత్సతో పాటు రోబోటిక్ సర్జరీలు చేయడం లాంటి పనులను చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. 2021లో ఏఐ ప్రాధాన్యాన్ని గుర్తించిన "జాసన్ కిర్టన్" అను శాస్త్రజ్ఞుడు ప్రతి ఏట 16 జూలై రోజున "ఏఐ ప్రశంస దినోత్సవం లేదా ఏఐ అప్రిషియేషన్ డే" నిర్వహించుకోవాలని ప్రపంచ మానవాళికి సందేశం ఇవ్వడంతో అది ప్రతి ఏటా సాంప్రదాయంగా ప్రపంచ దేశాలు జరుపుకోవడం కొనసాగుతున్నది.

**నిత్య జీవితంలో ఏఐ ప్రయోజనాలు:**

మానవాళి జీవనశైలితో ఏఐ విడదీయరాని సంబంధాన్ని ఏర్పరుచుకుంటున్నది. నేడు వైద్యరంగంలో వ్యాధి నిర్ధారణ, చికిత్స, సర్జరీ లాంటి ప్రయోజనాలను కలిగి ఉన్నది. రవాణా రంగంలో ట్రాఫిక్ నియంత్రణ, ఆటోమెటిక్ వాహనాల రూపకల్పన లాంటివి జరుగుతున్నాయి. విద్యారంగంలో నూతన ఆకర్షణీయ బోధనా పద్ధతులు, ట్యూటర్ విధులను ఏఐ సుసాధ్యం చేస్తున్నది. వినియోగదారుల సేవల్లో చాట్‌బూట్, వర్చువల్ ఏజెంట్స్ లాంటి విధులు నిర్వహించడంలో ఏఐ సఫలం అవుతున్నది. పర్యావరణ పరిరక్షణలో వాతావరణ నమూనాలు, శక్తి నియంత్రణ లాంటి పలు విధులను ఏఐ నిర్వహిస్తున్నది. వీటితో పాటు వినోదం, బ్యాంకింగ్, టెలీకమ్యూనికేషన్స్, ఆటోమొబైల్స్, గృహ విధులు లాంటి అనేక ప్రయోజనాలను ఏఐ కలిగి ఉన్నదని మన అనుభవం చెబుతున్నది. ఏఐ రంగం వరంగానే కాకుండా శాపంగా పలు నష్టాలను కూడా చూపుతోంది. పలు అనైతిక సమస్యలు, వ్యక్తిగత డాటా దుర్వినియోగాలు, ఉద్యోగాల్లో కోతలు, ఇతర పలు లోపాలను కలిగి ఉండడంతో కొంత జాగ్రత్త వహించాల్సి వస్తున్నది. ఏఐ టెక్నాలజీ ఒక ఇంజనీరింగ్ విభాగంలో శ్రమించే వారి అంశమే కాదు, ఆధునిక టెక్నాలజీని వినియోగించే లేదా వినియోగించని ప్రతి ఒక్కరికీ జీవితాలపై ప్రభావాన్ని చూపడం ఖాయమని తెలిసిపోయింది.

ఏఐ రంగం నైతిక విలువలకు లోబడి ఉండడంతో పాటు పారదర్శకత కలిగి మానవాళికి మేలు చేకూర్చే విధంగా ఉండాలని కోరుకోవాలి.

**భారతదేశంలో ఏఐ టెక్నాలజీ:**

భారత్‌లో ఏఐ రంగం వేగంగా వినియోగించబడుతూ, పలు విజయాలను నమోదు చేస్తున్నప్పటికీ ఇతర అభివృద్ధి చెందిన దేశాల టెక్నాలజీలతో పోల్చితే కొంత మందగమనం జరుగుతున్నట్లు అర్థం అవుతున్నది. ఏఐ విసురుతున్న పలు సవాళ్లను అధిగమిస్తూ రానున్న రోజుల్లో ఈ రంగంలో భారత్ కూడా పటిష్టమైన అడుగులు వేయాలని కోరుకుందాం. ఏఐ ప్రశంస దినం వేదికగా ఏఐ అనువర్తనాలను వివరించడం, చర్చలు నిర్వహించడం, ఏఐ ప్రాజెక్టులను ప్రదర్శించడం, ఏఐ పరిశోధకులను గుర్తించి ప్రశంసించడం, నైతికతను కాపాడడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు.

ఏఐ విప్లవం చూపిన బాటలో నడుస్తూ, ఏఐ టూల్స్‌ను మానవాళి శ్రేయస్సుకు వాడుకోవడం, భారతంలో మరో తరం ఏఐ విప్లవానికి నాంది పలకడం లాంటివి జరగాలని కోరుకుందాం, మానవుడి మేధస్సుకు ఏఐ సరి సమానం కాదని కూడా నమ్ముదాం.

## కరింనగరంలో జగన్నాథ రథయాత్రలో పాల్గొని పుణ్యం పొందండి




**జనసైన్యం సిటి**

16 జూలై పుణ్య గడియల్లో భారీ ఎత్తున నిర్వహించే ప్రతిష్ఠాత్మక జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో కరినగరం హిందూ భక్త సమాజం పెద్దఎత్తున పాల్గొని జగన్నాథుడి దీవెనలు పొందాలని కరినగరం ఇస్కాన్ బాధ్యులు డాక్టర్ నరహరి ప్రభూజీ కోరారు. ఈ రోజు కరినగరం ఇస్తాన్ శ్రీ రాధా గోవింద ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఐదవ ఏట నిర్వహిస్తున్న జగన్నాథ రథోత్సవంలో అనేక మంది భక్తులు, కళాకారులు పాల్గొని ఉత్సవానికి వన్నె తెస్తారని తెలిపారు. 16 జూలై రోజు మధ్యాహ్నం 12 గంటలకు పూజా కార్యక్రమాలు జరుగుతాయని, ఆ తర్వాత మహాశక్తి ఆలయం నుంచి బలభద్ర సుభద్ర తొబుట్టువులతో కొలువైన జగన్నాథుడి రథం భక్తులు లాగడంతో యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ మహోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంఎల్ఏ గంగుల కమలాకర్, మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునిల్ రావు, జిల్లా కలెక్టర్ చిత్ర, సీపీ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొంటారని తెలిపారు. జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ అధ్యక్షులు కన్న కృష్ణ మాట్లాడుతూ ఈ యాత్ర ఆద్యంతం భక్తుల కోలాటాలు, సాంప్రదాయ కళారూపాలు, భజనలు, నృత్యాలు, సంకీర్తనలు లాంటివి యాత్రలో భాగం అవుతాయని అన్నారు. మహాశక్తి ఆలయంలో 1:30 ప్రారంభించే రథయాత్ర సెయింట్ జాన్స్, లేబర్ అడ్డా, మంకమ్మతోట, గీతా భవన్, బస్ స్టేషన్, వన్ టౌన్, వెంకటేశ్వర ఆలయం, టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్ మీదుగా వైశ్యాభవన్ చేరుతుందని తెలిపారు. వైశ్యా భవన్‌లో ప్రవచనాలు, 1008 నైవేద్యాల సమర్పన, సాంస్కృతిక కార్యక్రమాలు, మహా అన్న ప్రసాదం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాశక్తి దేవాలయ ప్రాంగణంలో 12 నుంచి 1:30 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ రాజభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జగన్నాథుడి రథం లాగినా, స్పర్శించినా, రథ యాత్రలో పాల్గొన్నా పుణ్యం, మోక్షం లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తుమ్మల రమేష్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, రాళ్లబండి గోపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రేమానంద్? ప్రభుడీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జగన్నాథుడికి మధ్యాహ్న హారతితో కార్యక్రమం ముగిసింది.

# మౌనం మాటున దాగిన మాటలెన్నో



మౌనం మాటున దాగిన మాటలెన్నో
కాలం చాటున కాటువేసిన గాయలెన్నో
మది నదిలో కొట్టు మిట్టాడుతున్న జ్ఞాపకాలు ఎన్నో
కన్నీటి కొలనులో కనికరం లేని గర గరలు మరెన్నో
జీవితమనే సంద్రం లో మనసుకు హత్తుకునే జ్ఞాపకాలు పడవలా సాగించు,
మదిని నొప్పించే చేదు అనుభవాలు సంద్రం లో నే ముంచు
కలతలు ఎన్ని ఉన్న కపటం లేని మనసుతో జీవించు
నలుగురిని నవ్వించు
నా అనుకునేలా జీవన పయనం సాగించు.
కృష్ణ భక్తి తో తరించు
ప్రేమామృత రుచి ఆస్వాదించు.
హరే రామ హరే రామ రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే జై శ్రీ కృష్ణ



సుధా కృష్ణ నేదునూరి

# నేతకానీ కుల సమస్యలు పాలకులు మారిన సంవత్సరాలు గడిచిన మారని తలరాతలు



**జనసైన్యం సిటి**

తెలంగాణా రాష్టంలో నలుమూలలో విస్తరించి వుంది గోదావరి నాది తీరా ప్రాంతంలలో నివసిస్తున్న మా నేతకానీ. మహర్ కుల సమస్య లు మాత్రం మారడం లేదు. ఓట్లు వేయించుకోవడం తప్ప . అభివృద్ధి పార్చే నాయకులు . మా కులాన్ని పట్టించు కొనే నాయకులు లేరు.. దూల్లే వెంకటేష్ నేత . కుల సంగం రాష్ట్ర నాయకులు..... డిమాండ్..

స్వాతంత్రం వచ్చి డెబ్భై సంవత్సరాలు పైబడినప్పటికి మా బతుకులు విచిత్రం గానే వున్నవి. ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే చదరంగం లాగా మా బతుకులు వున్నవి.

స్వసంత్రం. రాకముందూ గిరిజనులతో మమేకమై జీవిస్తూ ఉండేవాళ్ళము. మొట్టమొదట సారి పత్తినుండి దారం తీసి బట్టలు మగ్గం పై చేనేతతో వేసిన వాళ్ళము. తాతలు ముత్తాతలు చెప్పేవారు. దొడ్డు నూలు బట్టలు వేస్తు గిరిజనులతో కలసి మెలసి వస్తువు మార్పిడి విధానంతో గిరిజనులతో కలసి మెలసి జీవిస్తూ వుండే వాళ్ళం. అడవిలో దొరుకో పండ్లు పల్లాలు తీసుకవచ్చి బైట మార్కెట్ లో అమ్ముకొని పోతారింపుకొనవాళ్ళము దాదాపు స్వాతంత్రం వచ్చే వరకు అడవిలో గిరిజనులతో. కలసి మెలసి జీవిస్తూ వస్తునాం.

ఉమ్మడి ఆదిలాబాద్. కరీంనగర్. వరంగల్. ఖమ్మం మహబూబాబాద్. జిల్లాలలో. గిరిజనులతో పాటు మైదాన ప్రాంతంలో నివసిస్తువుండె వాళ్ళం.

స్వతంత్రం వచ్చిన తరువాత మా దొడ్డు బట్టలకు గిరాకీ లేకుండా ఐనది నూలు వస్త్రాలు మార్కెట్లోనికి వచ్చుట వలన మా చేనేత వస్త్రాలకు డిమాండ్ లేకుంట పోయినది..

మేము బ్రతకడానికి మా వృత్తిపరంగా నష్టపోతున్నాం బ్రతకడానికి ఏమీపనిలేకుండా పోయినది. అప్పటినుడి ఎక్కడ పని దొరుకుతే అక్కడ కూలి నాలి చేసుకుంటూ బ్రతికేవాళ్ళము చదువులు సంధ్యలు మా కు తెలువది ఎక్కవగా గోదావరి నడితిరా మా నేతకానీ మహర్లు ఎక్కడ పని దొరుకుతే అక్కడ వుండేవాళ్ళు

స్వతంత్రం వచ్చే వరకు గిరిజనులతో మమేకమై జీవిస్తూ వస్తున్నాం. స్వతంత్రం వచ్చిన తరువాత ఏజెన్సీ ప్రాంతంలో మాకు ఎలాంటి హక్కులు లేకుంట ఐనవి బ్రతకడం కష్టతరం ఐనది. వ్యవసాయం చేయడానికి భూములు లేక మా వృత్తిపరంగా మా బట్టలకు గిరాకు లేక అనేకమైన వొదిగోడుకులాలలో మా తాతలు ముత్తాతలు జీవించే వాళ్ళు. మహారాష్ట్ర కు అనుకోని వున్నా తెలంగాణా రాష్ట్ర గ్రామములలో అన్నాడు ప్రతి నేతకానీ గ్రామములలో చేనేత మగ్గలు ఉండేవి రత్నాలు దొడ్డు బట్టలు వేసే వారు అనీ ఇప్పటికి ఆసిఫాబాద్ జిల్లాలలో అనేక మండలంలో నీ పలు గ్రామములలో బట్టలు నేసే రత్నాలు వున్నాయి అనీ చెప్పేవాళ్ళు. మహారాష్టకు అనుకోని వున్నా తెలంగాణా రాష్టం లోని గ్రామములలో మరాఠి మాట్లాడే వాళ్ళు.. నేతకానీ. మహర్ కులస్తులకు లిపిలేని బాషా వున్నది. మరాఠి మాట్లాడటం మాకులానికి పూర్వం నుండి వస్తున్నటువంటి బాషా మరాఠి. ప్యూర్ మరాఠి మాట్లాడేవాళు ళ అప్పటిఉన్నటువంటి ఆచారం ఉండేనో కొన్ని ప్రాంతాములలో మహర్ . అనీ మాల అనీ నేతకానీ మరికొన్ని ప్రాంతంలో. పద్మశాలి. కుల సర్టిఫికెట్స్ తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం వున్నా ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ జిల్లాలోనే ఈ విధంగా కుల సర్టిఫికెట్ తీసుకోవడం జరుగుతుంది.. మా భాషలో బామ్మర్దిని మాయొ సాలె అనీ పిలుస్తారు . పార్వం లో మయ్యో సాలె. నా బామ్మర్ది. అనే పదం నేడు ఎక్కడికో దారితిసినది. కులం ఐపోయినది... మానేతకానీ కుల వృత్తి. మరుగున పడిపోయినది ప్రస్తుతం. చదువు సంధ్యలు లేక వున్నా కొద్దిగొప్ప భూములలో వ్యవసాయం . కూలి నాలి పనులు చేసుకొంటు బ్రతుకుతున్నాం. ఏజెన్సీ ప్రాంతములోని నేతకానీ వారికీ భూమికి పట్టబుక్స్ లేవు అన్ని రంగములలో చాలా వెనుకబడి పోయినం రాజకీయంలో ఆర్థికంగా సామాజిక చదువులు ఉద్యోగాలు కులంకు గుర్తింపులేక ఇప్పటికి నేతకానీ కులం అంటే మీది ఏ కులం అనీ చాలా సందర్భంలాలలో చదువుకొనే నేతకానీ కులం వారికీ అదురైనా పరిస్థితులు.. అనేకంగా వున్నవి.

మాకులం చైత్యం లెకపివడం. మైదానం ప్రాంతంలో వుండే నేతకానీ మహర్ కులాస్తులకు. ఏజెన్స్ ప్రాంతంలో వుండే నేతకానీ కులం వారికీ మరాఠి ప్యూర్. మైదానం ప్రాంతాములో వైన్నవారి కి కల్తీ మరాఠి మాట్లాడుతున్నామ్. పూర్వం నుండి కులం బంధాలు బంధుత్వాలు. ఏర్పాటు చేసుకోవడం. అందరి ఇండ్ల పేర్లు ఒకే విధంగా వున్నాయి. పండగలు అందరం ఏడ్ల పొలాల అమావాస్య. పండగను. పూర్వం నుండి చేసుకోవడం మా కుల ఆచారం. ఏడ్ల పొలాల పండుగను చేసుకోవడానికి పైసలు లేకుంటే పోరన్ని అమ్మి పండుగ చేసుకొనేవారు అనీ ఇప్పటికి కుల పెద్దలు చెప్పుతూ వుంటారు. పొలాల పండుగ కు ఆడవారు మహిళలు గురుగుల పండుగ బొడ్డమ్మ. పండుగ జరుపుకొనేవారు. కల క్రమణ కొన్ని గ్రామములలో మానేస్తున్నారు. ఎంతో పవిత్రముగా భక్తి శ్రద్దలతో మూడురోజులు. ఈ పండుగని జరిపుకోవడం పూర్వంనుడి వస్తున్నా మా కుల ఆచారం. కుల గురువు. గారు వచ్చి పొలాల పండుగకు మా ఇల్లాలో పూజలు చేసి మేము ఇచ్చే దాన ధర్మలు తీసుకవేళ్లెవరు... మా గురువు శ్రీ అంగదేశ్వరా. మహర్షి గారు...ఇప్పటి చాలా గ్రామములలో జిల్లాలో ఎంతో భక్తి శ్రద్దలతో ఏడ్ల పొలాల పండుగను మా నేతకానీ కులంవారు జరుపుకోవడం జరుగుతుంది.

మా జనాభా ఎంతో వున్నప్పటికి పాలకుల మారుతున్నారు. ప్రభుత్వలు మారుతున్నవి. మా నేతకానీ కుల తలరాతలు మాత్రం మారడం లేదు.....

ఎస్.సి . యస్. టీ. నియోజకవర్గ లలోనే కాకుండా జనరల్ స్థానములలో కూడా మా నేతకానీ. మహర్ కులస్తులు అనేకం. గ వున్నప్పటికి గుర్తిపు లేకపోవడం మా కులానికి శాపం గ మారినది. అన్ని రంగములలో మా నేతకానీ సమాజం చాలా వెనుకబడి వున్నది. 65%నేతకానీ కుటుంబాలు దరిద్ర్య రేకకు దిగువనే వున్నాయి. ప్రస్తుతం పాఠశాలలో పిల్లలకు చదువుకోవడానికి శిట్స్ రావడం లేదు ఉద్యోగాలు రోస్టర్ పాయింట్స్ విధానం వాళ్ళ ఉద్యోగాలు రాకుండా పోతున్నాయి.. ఏజెన్సీ ప్రాంతములోని పోడు వ్యవసాయం చేస్తున్న నేతకానీ మహర్ కులస్తులకు భూమి పట్టాలు ఇవ్వడం లేదు సంక్షేమ పథకాలు రావడం లేదు. మా కుల ఓట్లు కేవలం ఓటు బ్యాంక్ గానే వాడుకొంటునారు. తప్ప మాకు మేలుచేయడం లేదు.

ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం సమాన ఓటు హక్కు ను కలిపించింది ఓటు హక్కును బావ ప్రకటన షేచ్ఛా ప్రశ్నిచే హక్కు చామాచారం హక్కు చట్టంబముందు సమానత్వమే

ప్రజల సమస్సలు పరిష్కరానికి నిర్మాణత్మాకంగా కృషి చేయాలి భారత రాజ్యాంగం నిర్మాత ఐతీ.దీ. =.అంబేద్కర్ గారు రాజ్యాంగం నీ అందించినప్పుడు సౌమ్యం విజయవంతం కావాలంటే ప్రజలలో రాజ్యాంగం స్ఫూర్తి సమానత్వం భావన ఉండాలని చెప్పినాడు. రాజ్యాంగం ఎంత గొప్పది ఐనా దాని అమలు చేసినప్పుడే ప్రజలు బాధ్యగా లేకపోతే. పాలకులు నిర్లక్యం చూస్తారు ప్రజలని

అభివృద్ధి చెందిన కులాలకే దేవులప్మెంట్ కార్పొరేషన్ లు ప్రకటిస్తున్న ప్రభుత్వలు. అభివృద్ధి కి ఆమెడా దూరంలో ఉన్నట్టు వంట్టి కులాలను మరుగున పరుస్తున్న పాలకులు.. జనాభా తక్కవ గ వున్నా కులాల్లాలో ఉద్యోగాలు. మంచి ఆర్థిక అంగ వున్నా కులాలు రాజకీయం ముందు వర్సలో వున్నా కులాలకు దేవులప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాడు చేస్తున్నారు. అభివృద్ధి చెందని ాా. జ. కులాలలో దీ. జ. కులాలలో అనేకమైన అభివృద్ధి చెందని కులాలు అంటరానిత్తనంకు దూరంగా వున్నా కులాలు అన్ని రంగములలో అభివృద్ధి దూరంగా వున్నా కులాలను అభివృద్ధి పార్చాలి అలాంటి కులాలకు దేవులప్మెంట్ కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి ఆయా కులాలను అన్ని రంగములలో అభివృద్ధి పరిచటానికి ముందుకు తీసుకవేళలు ప్రభుత్వం..

# మాదాపూర్ లో యువకుడి దారుణ హత్య!



**జనసైన్యం సిటి**

హైదరాబాద్‌లోని మాదాపూర్, పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్య కు గురయ్యాడు, ప్రేమ వేధింపుల వివాదం భాస్కర్ అనే వ్యక్తి హత్యకు గురై నట్లు తెలుస్తుంది, మంగళవారం రాత్రి రామేశ్వరం కేఫే ఎదుట భాస్కర్ అనే యువకుడిపై ఇద్దరు వ్యక్తులు కర్రలు, కత్తులతో విచక్షణా రహితంగా దాడి చేయడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన తో మాధాపూర్ ప్రాం తంలో తీవ్ర కలకలం రేగింది. అందిన సమాచారం ప్రకారం.. మృతుడి పై ఇద్దరు యువతులను వేధిస్తున్నాడనే ఆరో పణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై గతంలో మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. అప్పట్లో పోలీసులు ఇరు వర్గాలకు కౌన్సె లింగ్ నిర్వహించిన ప్పటికీ భాస్కర్ ప్రవర్తనలో మార్పు రాలేదు.ఈ మధ్యకాలంలో భాస్కర్,దమ్ముంటే హైదరాబాద్‌కు రండి చూసుకుందాం అంటూ సవాల్ విసిరి నట్లు సమాచారం. దీంతో ఆగ్రహానికి గురైన ఓ యువతి తండ్రి, మరో వ్యక్తితో కలిసి వరంగల్ నుంచి హైదరాబాద్ కు వచ్చి పథకం ప్రకారం దాడి చేశారు. హత్య అనంతరం నిందితులిద్దరూ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగి పోయారు. మరోవైపు డయల్-100కు సమాచారం అంద డంతో పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.ఘటనాస్థలికి క్లూస్ టీమ్ చేరుకుని కీలక ఆధారాలను సేకరిం చింది. అనంతరం భాస్కర్ మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రేమ వేధింపుల వివాదమే ఈ హత్య కు కారణమా.? లేదా ఇతర కోణాలు కూడా ఉన్నాయా.? అనే దానిపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగు తోంది. ప్రస్తుతం నిందితులిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నారు.

# కొలువుల కొట్లాటకై తరలి వెళ్లిన సిపిఎం శ్రేణులు

**జనసైన్యం సిటి**



సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో కొలువుల కొట్లాట మహా ధర్నాకు కరీంనగర్ జిల్లా నుండి సిపిఎం శ్రేణులు తరలి వెళ్లారు. పార్టీ జండా ఊపి ప్రారంభించిన జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమర శంఖారావం పూరించిందన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిరుద్యోగ యువత వ్యతిరేక విధానాలపై కొట్లాట ప్రారంభమైందని, ఈ ధర్నా ఆరంభం మాత్రమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని,నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచకపోగా, తమ వయో పరిమితి మించిపోతోందని నోటిఫికేషన్లు విడుదల చేయాలని పోరాటం చేస్తున్న నిరుద్యోగుల ఉద్యమాలను అణచివేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తుంటే మాట దాటవేస్తున్నారని విమర్శించారు.ఖాళీల భర్తీకి ఎటువంటి చర్యలు తీసుకోకుండా, అసత్య ప్రకటనలు,మోసపూరిత హామీలతో నిరుద్యోగులను ఇంకా ఎంత కాలం మోసం చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఇల్లు పొలాలు స్థలాలు తాకట్టుపెట్టి సంవత్సరాల తరబడి విలువైన శ్రమను, కాలాన్ని డబ్బును వెచ్చించే నిరుద్యోగులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లు రాక సంవత్సరాల తరబడి నిరుద్యోగులు గ్రంధాలయాల చుట్టూ తిరుగుతూ లక్షల రూపాయలను పోటీ పరీక్షల కోసం ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని, డీఎస్సీ,గ్రూప్1,2,3,4లతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగులు అందరికీ నెలకు 5000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఎలాంటి వివాదాలు, కోర్టు కేసులు లేకుండా వివాదాస్పదమైన జీవోలను తొలగించి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులన్నింటినీ తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్ పటేల్, నాయకులు సురేష్, పుల్లెల మల్లయ్య, కే అరవింద్, తిప్పారపు రోహిత్, ఆకాష్, రాజ్ కుమార్, అరవింద్,వినయ్, భూమేష్,సందేశ్,విష్ణు,నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# జన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు అందుకున్న చిలుక నరేందర్

మానకొండూర్ మండలం సదాశివపల్లి 7వ డివిజన్ అల్లు శిరీష్ డిస్టిక్ ప్రెసిడెంట్ కరీంనగర్ చిలుక నరేందర్ చెందిన హైదరాబాదేలోని సుందరయ్య విజ్ఞాన కళా క్షేత్రంలో బుధవారం జరిగిన ఘన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తోలి ఉప ముఖ్యమంత్రి డా.తాటికొండ రాజయ్య గారి చేతుల మీదుగా అల్లు శిరీష్ డిస్టిక్ ప్రెసిడెంట్ కరీంనగర్ చిలుక నరేందర్ కు డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు-2026 ప్రదానం చేశారు.జన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమాజ సేవ ఆపదలో ఉన్న వారికి రక్తం దొరకని పరిస్థితుల్లో నేనున్నాను అంటూ తన వంతుగా,రక్తదానాలు 26 సార్లు మరియు ప్లేట్లె సులు ఇచ్చాడు.అలాగే అనాధాశ్రమంలో,ఎండాకాలంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సేవలందిస్తున్న సందర్భంగా,చిలుక నరేందర్ ను అవార్డుతో పాటు ప్రశంసాపత్రం,జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జన సాహిత్యం అకాడమీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అవార్డు రావడం పట్ల గ్రామ ప్రజలు,స్నేహితులు,చిలుక నరేందర్ కు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

జనసైన్యం సిటి



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం




రాజుకు జన్మదిన శుభాకాంక్షలు



శారదకు జన్మదిన శుభాకాంక్షలు



జనార్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు




# పలు గ్రామాల్లో ఎస్ఐఆర్ కేంద్రాల పరిశీలన



**జనసైన్యం సిటి**

చిన్నకోడూరు: పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ కేంద్రాలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి, ఓటరు నమోదు ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని బీఎల్ఓలు, బీఎల్ఏలకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు హోటల్ నిర్వహణ ద్వారా జీవనోపాధి పొందుతున్న కుటుంబానికి అందించిన టీ స్టాల్‌ను బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులను నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. "ఎద్దేడ్చిన ఎవసం – రైతేడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదు" అనే సామెతను గుర్తు చేస్తూ, రైతు సంక్షేమాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వమూ ప్రజల మద్దతు పొందలేదని ఏలేటి రాధాక్రిష్ణ శర్మ, కూర మాణిక్యారెడ్డి, కాముని శ్రీనివాస్ లు పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న కరువు పరిస్థితులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడం లేదని విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు రైతులను నిర్లక్ష్యం చేసిన విధానాన్నే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వెంటనే కన్నెపల్లి నుంచి ప్రాజెక్టులను నింపి రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అలాగే, కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసి రక్తం చల్లుత అని చేసినట్లు ప్రచారంలో ఉన్న హింసాత్మక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

మండలం లోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, కాముని ఉమేష్ చంద్ర, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్య, మోసర్ల మధుసూదన్ రెడ్డి, కాల్వ ఎల్లం, కిస్టాపూర్ సర్పంచ్ రాజిరెడ్డి, రేగుల దేవయ్య, నముండ్ల హరీష్, గడ్డం రాజేశం, బండిపల్లి రాజవ్వ, కామ శ్రీనివాస్, వనాకర్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ బోనమెత్తె తెలంగాణ పులకించె



ఆషాడ మాసం వచ్చింది
గోల్కొండ కోట మురిసింది
ఎల్లమ్మ తల్లి జాతరకు
తెలంగాణ నేల కదిలింది
నెత్తిన ఎత్తిన బంగారు బోనం
గుండె నిండా అమ్మపై ధ్యాస
ఘటాల ఊరగింపుల వైభవం
కోట దారి పొడువునా
జన సందోహం!
ఒంటి నిండా పసుపు రంగు
నుదుట ఎర్రని కుంకుమ బోట్లు
నడుముకు కట్టినఎర్రటి గుడ్డలు
పోతరాజుల రూపమే వీరత్వం
చేత పట్టిన పెద్ద కొరడాలు
ఘులిపిస్తూకొట్టే దెబ్బలు
ఆ శబ్దాల రౌద్ర రూపానికి
భక్తుల గుండెలు ఉప్పొంగును
చేత పట్టిన వేప మండలు
నోట పలికే అమ్మ నామాలు
డప్పుల దరువుల వేగానికి
శివ సత్తి పూనకాల ఊపుడు
మైమరిచి ఆడే నృత్యాలు
కళ్ళల్లో మెరిసే భక్తి కాంతులు
అమ్మ రూపమే వారై నిలువగా
జనమంతా కొలిచే మొక్కలు
అమ్మ ఆవహించిన వేళలో
భవిష్యత్తు చెప్పే వాక్కులో
కోట బురుజులు సైతం వినెను
భక్తుల కష్టాలు తీరెను
తొట్టెల ఊరేగింపుల అందం
తెలంగాణ భక్తికి ప్రతీకం
మంగళ హారతుల వెలుగులు
దేవాలయం నిండా కాంతులు
అమ్మకు సమర్పించే సాకలు
భక్తులు మొక్కుకొనే మొక్కలు
జగదాంబ తల్లి కరుణిస్తే
కరువు తీరి పండును పంటలు
తెలంగాణ సంస్కృతికి
ఇది అద్దం పడుతుంది
గోల్కొండ బోనమే మనకు
గర్వం అమ్మ దీవెనలు
అందరిపై ఉండాలని
చేతులెత్తి మొక్కుదాం సర్వం!
గోల్కొండ బోనాలు సబ్బండ
కులాల ఉమ్మడి జాతర
సామాజిక సమరసతకు
సాంస్కృతిక సమైక్యతతో
తెలంగాణ సంస్కృతి వైభవాన్ని
చాటిచెప్పే గొప్ప పండుగ
సమాజంలోని అన్ని వర్గాల (సబ్బండ )ప్రజల భాగస్వామ్యంతో
బోనాల పండుగ ఘనంగా
జరిగి తెలంగాణ సంస్కృతిని
ప్రపంచానికి చాటడంలో
విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ



నేదునూరి కనకయ్య

# నైపుణ్య యువతే దేశ ఉజ్వల భవిత



**జనసైన్యం సిటి**

భారత దేశవ్యాప్తంగా అత్యధిక యువ మానవ వనరుల సంపద ఉన్నదని, ప్రతి యువతీయువకులు ఉన్నత చదువులతో పాటు నైపుణ్యాలను కలిగి ఉన్నట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్, వ్యక్తిత్వ వికాస నిపుణులు తెలిపారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా ఈ రోజు వాగేశ్వరి మహిళా డిగ్రీ కళాశాలలో శాతవాహన లయన్స్ క్లబ్, లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సంయుక్తంగా ప్రథమ సంవత్సరం విద్యార్థినిలకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సక్రమమైన చిన చర్యను అలవాటు చేసుకొని ఉన్నత చదువుల్లో రాణించడానికి తగిన కృషి చేయాలని సూచించారు. చదువుల్లో రాణిస్తూనే సాంకేతిక లేదా ల్యాబ్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇదే క్రమంలో ఆకర్షణీయమైన వ్యక్తిత్వం కోసం అవసరమైన వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. నేటి ఆధునిక ఏఐ-డిజిటల్ సమాజంలో నైపుణ్యాలు లేని యువతకు భవిష్యత్తు లేదని పేర్కొన్నారు. విద్యకు సాంకేతిక నైపుణ్యాలు, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం తోడైతే ఉన్నత స్థానానికి చేరడం ఖాయమని తెలిపారు. నైపుణ్యాలు లేని డిగ్రీలు నిరుపయోగమని తెలిపారు. కళాశాల చైర్మన్ బి వి గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డిలతో పాటు శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు లయన్ ఎం మహేందర్, లయన్ ఎన్ వేణుగోపాల్, లయన్ ఎం ప్రవీణ్ కుమార్, సీనియర్ లయన్ పి సురేందర్ తదితరులతో పాటు 150 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పిచ్చుక పై బ్రహ్మాస్త్రం (యూఏపీఏ) ప్రయోగం



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశంసించడం ఎంత సహజమో, విమర్శించడం కూడా అంతే సహజం. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక స్వేచ్ఛల్లో భాగం. ఆ హక్కును వినియోగించిన ప్రతి ఒక్కరినీ శత్రువులుగా చూడటం, వారి మాటలను దేశ భద్రతకు ముప్పుగా చిత్రీకరించడం, కఠిన చట్టాలను ప్రయోగించడం ప్రజాస్వామ్య ఆత్మకు విరుద్ధం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో యూట్యూబర్ రావణ్‌పై అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) ప్రయోగించిన ఘటన దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఒక వ్యక్తి వ్యాఖ్యలు ఎంత తీవ్రమైనవైనా, వాటిని ఎదుర్కోవడానికి చట్టం పేరుతో అత్యంత కఠినమైన ఆయుధాలను ఉపయోగించడం ప్రజాస్వామ్య బలాన్ని కాకుండా, అధికార అసహనాన్ని ప్రతిబింబిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అన్ లాఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ యాక్ట్ (యూఏపీఏ) ఉద్దేశం ... దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడం. ఈ చట్టం సాధారణ క్రిమినల్ చట్టాల కంటే భిన్నమైనది. ఇందులో బెయిల్ పొందడం అత్యంత క్లిష్టం. విచారణ పూర్తికాకముందే దీర్ఘకాలం జైలులో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. అందుకే దీనిని "ప్రక్రియే శిక్ష" (ప్రాసెస్ ఇట్సెల్ఫ్ బికమ్స్ పనిష్మెంట్ ) అనే విమర్శ తరచూ వినిపిస్తుంది. అలాంటి చట్టాన్ని సాధారణ రాజకీయ విమర్శలు, సోషల్ మీడియా వ్యాఖ్యలు లేదా ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేసిన వారిపై ప్రయోగిస్తే, అది చట్ట దుర్వినియోగంపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది.

దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా కవులు, రచయితలు, కళాకారులు, ప్రజా గాయకులు, స్టాండప్ కమెడియన్లు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, యూట్యూబర్లు, స్వతంత్ర జర్నలిస్టులు, రాజకీయ విశ్లేషకులపై యూఏపీఏ, దేశద్రోహం వంటి కఠిన చట్టాల వినియోగం పెరిగిందనే విమర్శలు కేవలం ప్రతిపక్షాల నుంచే కాదు, మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు, మానవ హక్కుల సంస్థలు కూడా వ్యక్తం చేస్తున్నాయి. వివిధ నివేదికల ప్రకారం యూఏపీఏ కింద నమోదైన కేసుల్లో శిక్షల శాతం చాలా తక్కువగా ఉండగా, బెయిల్ పొందక ముందే నిందితులను సంవత్సరాల పాటు జైలులో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో చివరకు నిర్దోషిగా బయటకు వచ్చినా, వారి వ్యక్తిగత జీవితం, కుటుంబం, ఉపాధి, సామాజిక గౌరవం తీవ్రంగా దెబ్బతింటాయి. ఈ నేపథ్యంలో చట్టం శిక్షించకముందే, ప్రక్రియే శిక్షగా మారుతోందనే విమర్శ బలపడుతోంది.

ప్రభుత్వాన్ని విమర్శించడం దేశద్రోహం కాదు. ప్రభుత్వాన్ని, దేశాన్ని ఒకటిగా చూడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ప్రభుత్వాలు ఎన్నికల ద్వారా వస్తాయి, పోతాయి. కానీ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశం శాశ్వతం. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించడం అంటే దేశాన్ని వ్యతిరేకించడం కాదు. వాస్తవానికి విమర్శలే ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం. అధికారంలో ఉన్నవారు చేసే తప్పులను ఎత్తిచూపే స్వేచ్ఛ లేకపోతే, అవినీతి, అధికార దుర్వినియోగం,



నియంతృత్వ ధోరణులు మరింత బలపడతాయి. ఒక వ్యక్తిపై ఒకేసారి అనేక పోలీస్ స్టేషన్లలో వేర్వేరు కేసులు నమోదు చేయడం, ఒక కేసులో బెయిల్ వచ్చిన వెంటనే మరో కేసులో అరెస్టు చేయడం, పదేపదే కస్టడీలో ఉంచే ప్రయత్నాలు చేయడం వంటి పరిణామాలు ఇటీవలి కాలంలో అనేక రాష్ట్రాల్లో కనిపిస్తున్నాయి. చట్టపరంగా ప్రతి కేసుకు ప్రత్యేక పరిస్థితులు ఉండవచ్చు. అయితే ఒకే సంఘటన లేదా ఒకే తరహా వ్యాఖ్యల ఆధారంగా వరుస కేసులు నమోదు చేసి వ్యక్తిని నిరంతరం వేధించడం న్యాయస్ఫూర్తికి విరుద్ధమనే అభిప్రాయాన్ని న్యాయ నిపుణులు పలుమార్లు వ్యక్తం చేశారు. ఇలాంటి విధానాలు ప్రజల్లో చట్ట వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి కాదు, రాజ్యాంగానికి సేవ చేయాల్సిన సంస్థ. చట్టాన్ని అమలు చేసే ప్రతి అధికారి రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా వ్యవహరించాలి. నేరం నిజంగా ఉగ్రవాదానికి సంబంధించినదా? దేశ భద్రతకు వాస్తవ ప్రమాదమా? లేక కేవలం ఘాటైన రాజకీయ విమర్శేనా? అనే అంశాలను అత్యంత జాగ్రత్తగా పరిశీలించకుండా యూఏపీఏ వంటి చట్టాలను ప్రయోగించడం వల్ల చివరకు చట్టం విశ్వసనీయతే దెబ్బతింటుంది.

రాజకీయ నాయకులు కూడా అధికారాన్ని విమర్శలను అణచివేయడానికి కాకుండా, వాటికి సమాధానం చెప్పడానికి వినియోగించాలి. ప్రజాస్వామ్యంలో విమర్శకు సమాధానం మరొక వాదన కావాలి; కేసు కాదు. అసత్య ప్రచారం జరిగితే పరువు నష్టం చట్టాలు ఉన్నాయి. ద్వేష ప్రసంగం ఉంటే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో తగిన నిబంధనలు ఉన్నాయి. కానీ ప్రతి రాజకీయ విమర్శను ఉగ్రవాదానికి అనుసంధానం చేయడం చట్టం ఉద్దేశాన్ని వక్రీకరించినట్లే అవుతుంది.

అదే సమయంలో సోషల్ మీడియా కార్యకర్తలు, యూట్యూబర్లు, రాజకీయ వ్యాఖ్యాతలు కూడా తమ బాధ్యతను గుర్తుంచుకోవాలి. భావ ప్రకటన స్వేచ్ఛకు రాజ్యాంగం రక్షణ కల్పించినప్పటికీ, అది అపరిమిత హక్కు కాదు. వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలు, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు, తప్పుడు సమాచార ప్రచారం ప్రజాస్వామ్యానికి కూడా హానికరమే. విమర్శ వాస్తవాల ఆధారంగా, బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రజల విశ్వాసం సంపాదించేది సంచలనంతో కాదు, విశ్వసనీయతతో.

ఈ మొత్తం పరిణామంలో అత్యంత కీలకమైన పాత్ర న్యాయవ్యవస్థదే. వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో సుప్రీంకోర్టు, హైకోర్టులు గతంలో అనేక చారిత్రాత్మక తీర్పులు ఇచ్చాయి. యూఏపీఏ వంటి కఠిన చట్టాల దుర్వినియోగంపై కూడా స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమని న్యాయవాదులు, పౌర సమాజ సంస్థలు చాలాకాలంగా కోరుతున్నాయి. ఒక వ్యక్తిపై ఒకే తరహా ఆరోపణలతో వరుసగా అనేక కేసులు నమోదు చేసే ధోరణిపై కూడా అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన ప్రమాణాలను రూపొందించాల్సిన అవసరం ఉంది. అలా జరిగితే చట్టబద్ధమైన దర్యాప్తుకు ఆటంకం కలగదు; అదే సమయంలో పౌర హక్కుల దుర్వినియోగం కూడా తగ్గుతుంది.

ప్రజాస్వామ్యం బలపడేది భయంతో కాదు, భిన్నాభిప్రాయాలతో. ప్రభుత్వం విమర్శలను శత్రుత్వంగా కాకుండా ప్రజల స్పందనగా స్వీకరిస్తే పాలన మెరుగుపడుతుంది. పోలీసులు రాజ్యాంగ నిబద్ధతతో వ్యవహరిస్తే చట్టంపై గౌరవం పెరుగుతుంది. రాజకీయ నాయకులు సహనాన్ని ప్రదర్శిస్తే ప్రజాస్వామ్య సంస్కృతి బలపడుతుంది. మీడియా, యూట్యూబర్లు బాధ్యతాయుతమైన విమర్శలు చేస్తే ప్రజల విశ్వాసం పెరుగుతుంది. న్యాయవ్యవస్థ పౌర స్వేచ్ఛలను దృఢంగా కాపాడితే రాజ్యాంగం మరింత సజీవంగా ఉంటుంది.

ప్రజాస్వామ్యంలో "పిచ్చుక పై బ్రహ్మాస్త్రం" ప్రయోగించడం పాలకుల బలానికి సంకేతం కాదు; అసహనానికి, అసమర్థతకు నిదర్శనం. ప్రజల ప్రశ్నలకు సమాధానం చట్టాల బెదిరింపులు కాదు, పారదర్శక పాలన. విమర్శలను అణచివేసే ప్రభుత్వాలు తాత్కాలికంగా నిశ్శబ్దాన్ని సృష్టించవచ్చు; కానీ ఆ నిశ్శబ్దం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి ప్రమాదకరం. ప్రశ్నించే గొంతులను రక్షించినప్పుడే రాజ్యాంగం బతుకుతుంది. భిన్నాభిప్రాయాలకు స్థానం కల్పించినప్పుడే ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో ఊపిరి పీలుస్తుంది.




## తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థకు మొక్కలు అందించనున్న కొడిమ్యాల సర్పంచ్, ఉపసర్పంచ్



కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.

వర్షాకాలంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థకు కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య సహకారం అందించారు. వివిధ గ్రామాల్లో మొక్కలు నాటేందుకు సంస్థ ప్రతినిధులు మొక్కలు కావాలని కోరగా, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య వెంటనే స్పందించి రెండు వేల మొక్కలు అందజేయడానికి ముందుకు రావడం అభినందనీయమని సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శ్రీనివాసుని నిత్యకళ్యాణం చిత్రపటం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కొడిమ్యాల మండలంలోని ఆలయాల్లో భక్తులకు దర్శన నియమావళి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన స్థానిక వార్డు సభ్యులు చిలువేరి శ్రీనివాస్ గౌడ్‌ను వారు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలువేరి శ్రీనివాస్ గౌడ్, మొగిలిపాలెం శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, నాంపెల్లి శ్రీనివాస్, చెన్న దేవేందర్, బల్ల చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో భాగంగా 22వ డివిజన్‌లో ఉచిత మొక్కల పంపిణీ



జనసైన్యం సిటి

వనమహోత్సవం సందర్భంగా కరీంనగర్ నగరంలోని 22వ డివిజన్ హిందూపురి కాలనీ సమీపంలో స్థానిక కార్పొరేటర్ బండ రమణ రెడ్డి , నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారి అధ్యక్షతన డివిజన్ ప్రజలకు ఉచిత మొక్కలను పంపిణీ చేశారు.

అనంతరం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నగరాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురి కాలనీ కమిటీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కార్యదర్శి మహేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావోత్సవ వేడుకలు

జనసైన్యం సిటి












స్థానిక కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఈరోజు క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా॥ ఇ. ప్రసాదరావు క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణ లో భాగంగా విద్యార్థులను ఆజాద్, బోస్, ఝాన్సీ, తిలక్ అనే నాలుగు గృహాలు గా విభజించి వాటికి హౌస్ మాస్టర్, కో హౌస్ మాస్టర్, కెప్టెన్, వైస్ కెప్టెన్లను నియమించి వారికి బ్యాడ్జీలను అందచేసి వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు హౌస్ ల వారిగా పోటీలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గృహాల వారి గా కవాతు ను నిర్వహించి, అతిధులకు గౌరవ వందనం చేశారు. హౌస్ మాస్టర్స్ గృహాల వారిగా పతాకాలను ఎగరవేసి,వారి బృందాన్ని పరిచయం చేశారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా॥ ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ క్రీడాగృహాలు విద్యార్థుల మధ్యలో ఉన్నతమైన విలువలు, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్,




హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, హౌస్ కన్వీనర్స్ విజయ్, యస్.రాజు, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, హౌస్ మాస్టర్లు, హౌస్ కెప్టెన్లు. పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వానలు పడాలే



దండిగా వానలు పడాలే
ధరణి మురవాలే
వానలు పడాలే
వాగు వంకలు నిండాలే!!
పచ్చని పైరు పంటలు పండాలే
చెరువులు నిండాలే
చేపలు దండిగా ఉండాలే
బావులు నిండాలే
బాగా పంటలు పండాలే!!
కర్షకుని కష్టాలు తీరాలే
కర్షకుడు కడుపు నిండా తినాలే
ధరణిలో దండిగా పంటలు పండాలే
అవనిలో అందరూ మురవాలే!!
పల్లెలు పచ్చగా ఉండాలే
పశువుల గాసం దొరకాలే
బాగా వానలు పడాలే
బంగారు పంటలు పండాలి
వానతో వ్యవసాయం ముందుకు సాగాలి
ధరణిలో జనమంతా సంతోషంగా
ఉండాలే !!



దేవులపల్లి రమేశ్

# యాదవుల ఆత్మగౌరవాన్ని అవమానిస్తే సహించేది లేదు

జనసైన్యం సిటి



ఈశ్వరమ్మ యాదవ్‌కు శివ చరణ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి..యాదాద్రి టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా నియమితులైన ఈశ్వరమ్మ యాదవ్‌పై రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు శివ చరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్, యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె హరిబాబు యాదవ్ పేర్కొన్నారు.రాజకీయ భేదాభిప్రాయాలు ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలి తప్ప, ఒక మహిళా నాయకురాలిని, ముఖ్యంగా బీసీ--యాదవ సమాజానికి చెందిన నాయకురాలిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఈశ్వరమ్మ యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలు ఆమె ఒక్కరినే కాకుండా యాదవ సమాజ ఆత్మగౌరవాన్ని, బీసీ మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.శివ చరణ్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని ఈశ్వరమ్మ యాదవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు, సంస్కారం ఉండాలని, మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యక్తిగత వ్యాఖ్యలను తెలంగాణ సమాజం సహించదని స్పష్టం చేశారు.క్షమాపణ చెప్పకుండా ఇదే వైఖరిని కొనసాగిస్తే యాదవ సంఘాలు, బీసీ సంఘాలు, మహిళా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టి, అవసరమైన చట్టపరమైన చర్యలకు ముందుకు వెళ్తామని హెచ్చరించారు.యాదవుల ఆత్మగౌరవం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, మహిళల గౌరవాన్ని కించపరిచే రాజకీయ సంస్కృతిని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని నూనె హరిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.

# సర్ ను లైట్ తీసుకుంటే ఓటు గల్లంతే




కరీంనగర్ : రాష్ట్ర ప్రజలంతా తప్పనిసరిగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ(సర్) ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. "సర్ ను లైట్ తీసుకుంటే... మీ ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉంది"అని హెచ్చరించారు. సర్ ప్రక్రియను ఎవరూ లైట్ తీసుకోవద్దని కోరారు. 'మీ ఓటును కాపాడుకోండి... మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి" అని పిలుపునిచ్చారు. ఈరోజు కరీంనగర్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ "సర్" ఫాంను నింపి చైతన్యపురిలోని సాధన స్కూల్ లో ఉన్న బీఎల్ వో అధికారుల వద్దకు వెళ్లి సమర్పించారు. అక్కడే ఆన్ లైన్లోనూ ఆ వివరాలను నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియ ఎలా కొనసాగుతోంది? ఎన్యుమరేషన్ దరఖాస్తులను అందరికీ పంపిణీ చేశారా? ఎంత మంది ఎన్యుమరేషన్ దరఖాస్తులను నింపి అందజేశారు? ఈ విషయంలో ఓటర్లు పడుతున్న ఇబ్బందులేమిటి? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 24లోపు ఎన్యుమరేషన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మంది ఓటర్లు మాత్రమే ఎన్యుమరేషన్ ఫాంలను అందజేశారని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్ర ప్రజలంతా సర్ ప్రక్రియలో పాల్గొనాలి. ఈనెల 24 వరకు సమయం ఉందని నిర్లక్ష్యం చేయకండి! చివరి రోజు కోసం ఎదురుచూడకండి. ఈ రోజే ఎన్యుమరేషన్ ఫారమ్ నింపండి... మీ ఓటును కాపాడుకోండి. అట్లాగాకుండా 'నా దగ్గర ఓటర్ ఐడీ ఉంది... నాకు ఏమవుతుందిలే" అని ఇంట్లో కూర్చుంటే... రేపు ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌కు వెళ్లిన తర్వాత "లిస్టులో మీ పేరు గల్లంతవుతుంది. అందుకే చేతిలో ఓటర్ ఐడీ ఉంటే సరిపోదు... ఓటరు జాబితాలో పేరు ఉండాలి. అందులో భాగంగా బీఎల్ఓ మీ ఇంటికి వస్తే సహకరించండి. సర్ ఫారమ్ తీసుకోండి. వివరాలు సరిచూసుకోండి. ఫారమ్ నింపి గడువులోగా అందించండి.

ముఖ్యంగా తెలంగాణ యువతను కోరుతున్నా... మీ ఫోన్‌లో గంటల తరబడి సోషల్ మీడియా చూస్తారు. రాజకీయాలపై పోస్టులు పెడతారు. ప్రభుత్వాలను తిడతారు. నాయకులను ప్రశ్నిస్తారు. కానీ మీ ఓటు లిస్టులో ఉందో లేదో ఒక్కసారైనా చూసుకున్నారా? ఓటే లేకపోతే... మీ ప్రశ్నకు ప్రజాస్వామ్య బలం ఎక్కడిది? మీ ఇంట్లో అమ్మ ఓటు చూడండి. నాన్న ఓటు చూడండి. కుటుంబ సభ్యుల ఓట్లు ఉన్నాయో లేదో చూడండి. ఎందుకంటే ఓటు అంటే కాగితం ముక్క కాదు. ఓటు అంటే ప్రజల చేతిలో ఉన్న అధికారం. ఓటు అంటే ప్రశ్నించే హక్కుకు బలం. ఐదేళ్లు నాయకులు ప్రజల దగ్గరకు రాకపోయినా, ఎన్నికల రోజు మాత్రం ప్రజల దగ్గరకు రావాల్సిందే. ఎందుకు? మీ చేతిలో ఓటు ఉంది కాబట్టి. అలాంటి ఓటును నిర్లక్ష్యంతో పోగొట్టుకుంటారా? ఆలోచించాలని కోరుతున్నా. ఎవరో చూస్తారులే... దీూా చూసుకుంటారులే... పార్టీ వాళ్లు చూసుకుంటారులే... అని వదిలేయొద్దు! మీ ఓటు బాధ్యత మీదే! ముఖ్యంగా ప్రతి యువకుడు "నా కుటుంబంలో ఒక్క ఓటు కూడా పోనివ్వను" అని సంకల్పంతో చేయాలి!

సర్ అనేది రాజకీయ కార్యక్రమం కాదు... ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమం. ఈ రోజు సర్ ఫారమ్‌ను నిర్లక్ష్యం చేస్తే రేపు పోలింగ్ బూత్ దగ్గర పశ్చాత్తాపపడే పరిస్థితి రావచ్చు! మీ ఓటును కాపాడుకోండి...ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి. ముఖ్యంగా కొన్ని చోట్ల సర్ పేరుతో హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది. మజ్లిస్ తో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ హిందువుల ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తోంది. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదముంది. తెలంగాణలోని హిందువులంతా జాగ్రుతం కావాలని, లేనిపక్షంలో తెలంగాణలో హిందువులంతా మైనారిటీలయ్యే ప్రమాదం ఉంది.

ఈ రోజు ఎన్యుమరేషన్ ఫారమ్ నింపడానికి పది నిమిషాలు కేటాయించకపోతే... రేపు ఎన్నికల రోజు "నా ఓటు ఎక్కడ?" అని బాధపడాల్సి వస్తుంది. అప్పుడు అధికారులను నిందించినా, వ్యవస్థను ప్రశ్నించినా కాలం వెనక్కి రాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. మీ ఓటు పోతే... మీ గొంతు బలహీనపడుతుంది. మీ ఓటు ఉంటే... మీ ప్రశ్నకు బలం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో నాయకుడి కంటే గొప్పవాడు ఓటర్. ప్రభుత్వాల భవిష్యత్తును నిర్ణయించేది ఓటర్. రాష్ట్ర, దేశ భవిష్యత్తును నిర్మించేది ఓటర్. అలాంటి అమూల్యమైన ఓటు హక్కును నిర్లక్ష్యంతో కోల్పోవద్దు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో కార్మికులకు అండగా ఉంటాం




కరీంనగర్ సెంట్రల్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు.. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. తమ సంఘ భవన నిర్మాణం కోసం తగిన స్థలం కేటాయించాలని వారు ఈ సందర్భంగా కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ కార్మికులందరూ ఒక సంఘంగా ఏర్పడి తమ అవసరాలను, సమస్యలను ఎన్నో ఇబ్బందుల నడుమ తీర్చుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం తమ సంఘం ఆఫీస్ అద్దెలు, ఇతర ఖర్చులను సభ్యులమంతా సొంత డబ్బులతో భరిస్తున్నామని సునీల్ రావు గారి దృష్టికి తీసుకెళ్లారు. పెరుగుతున్న అద్దెలు మరియు ఖర్చుల భారాన్ని తగ్గించుకునే ఆలోచనలో భాగంగా, సొంతంగా సంఘ భవనాన్ని నిర్మించుకోవాలని నిర్ణయించామని, స్పందించి భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో, కరీంనగర్ లోని అన్ని కార్మిక సంఘాల సౌకర్యార్థం నూతనంగా 'కార్మిక భవన్' ను నిర్మించనున్నట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి మార్గదర్శకత్వంలో ముందుకు వెళు తున్నామని, కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. కరీంనగర్ లోని కార్మిక సంఘాలన్నింటికీ ఉపయోగపడేలా ఒక ప్రత్యేక భవనాన్ని నిర్మించడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని. ఈ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇప్పించే బాధ్యతను తీసుకుంటామని అన్నారు. అలాగే భవన నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో బాధ్యత వహించి పూర్తి చేస్తామని తెలిపారు. కార్మికుల ఆరోగ్య, భవిష్య నిధికి సంబంధించిన EPF, ESI సమస్యల పరిష్కారానికి మరియు వారికి ఆ సౌకర్యాలు అందేలా చూసే బాధ్యత మాదేనని, కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ.. కార్మికులకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా నేరుగా మమ్మల్ని సంప్రదించవచ్చునని తెలియజేశారు. వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం. కార్మికులు ఎవరూ, ఎక్కడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి పక్షాన నిలబడి పోరాడతాం. కార్మికుల హక్కుల సాధనలో, వారి సంక్షేమం కోసం అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టడానికి తమ నాయకత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని యాదగిరి సునీల్ రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ దువ్వాసి రాజబాబు, వైస్ ప్రెసిడెంట్ కయ్యం పాపయ్య, జనరల్ సెక్రెటరీ బషీర్ మహమ్మద్, జాయింట్ సెక్రెటరీ పింగిలి మహేష్, ట్రెజరర్ కయ్యం నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పెండ్యాల అనిల్ రెడ్డి, నాయిని గంగారెడ్డి, వొల్లాల రవి మరియు ఇతర బాడీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సత్తా చాటింది



**జనసైన్యం సిటి**

5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు ఢ స్పోర్ట్స్ మీట్‌లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 11 పతకాలు సాధించి జోన్–3లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఈ పోటీల్లో కరీంనగర్ కమిషనరేట్ తరపున పాల్గొన్న క్రీడాకారులు 2 స్వర్ణ, 4 రజత, 5 కాంస్య పతకాలు సాధించి కమిషనరేట్‌కు గౌరవాన్ని తీసుకువచ్చారు.

పతక విజేతల వివరాలు:

పీసీ పి. రాజు (G.NO.3106) – 90 కిలోల బాడీ బిల్డింగ్ విభాగంలో స్వర్ణ పతకం, ఏఆర్‌పీసీ ఎస్. నరేందర్ (G.NO.296) – 85 కిలోల బాడీ బిల్డింగ్‌లో రజత పతకం,పీసీ ఎం.డి. వహాజుద్దీన్ (G.NO.3940) – 80 కిలోల బాడీ బిల్డింగ్‌లో రజత పతకం,ఏఆర్‌పీసీ ఎ. శంకర్ (G.NO.984) -- యోగా విభాగంలో స్వర్ణ పతకం,ఏఆర్‌పీసీ వి. సాయి మాధవ్ (G.NO.3687) -- ఆర్మ్ రెజ్లింగ్‌లో రజత పతకం, 55 కిలోల బాక్సింగ్‌లో కాంస్య పతకం,పీసీ జె. శ్రీనివాస్ (G.NO1658) – 81 కిలోల జూడోలో కాంస్య పతకం,డబ్ల్యూపీసీ ఎ. స్వప్న (G.NO.3088) -- 65 కిలోల ఆర్మ్ రెజ్లింగ్‌లో రజత పతకం,లిడబ్ల్యూపీసీ ఎం. అరుణ (G.NO.47) -- 77 కిలోల బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ విభాగాల్లో మూడు కాంస్య పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు.

జోన్–3 పతకాల పట్టిక:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ – 2 స్వర్ణ, 4 రజత, 5 కాంస్య (మొత్తం 11),సిద్ధిపేట కమిషనరేట్ – 5 పతకాలు

రాజన్న సిరిసిల్ల – 3 పతకాలు,కామారెడ్డి – 2 పతకాలు,మెదక్ – 2 పతకాలు..

ఈ విజయంతో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ జోన్–3లో అత్యధిక పతకాలు సాధించిన యూనిట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐపీఎస్, పతక విజేతలను అభినందిస్తూ, విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నిరంతర సాధనతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని కమిషనరేట్‌కు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తోందని, పోలీసు సిబ్బంది ఆరోగ్యవంతంగా, ఫిట్‌గా ఉండేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు.

## సహకార వ్యవస్థ బలోపేతం సర్కార్ లక్ష్యం



**జనసైన్యం సిటి**

రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థ బలోపేతానికి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నదని చెప్పారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నూతన భవనం ద్వారా రైతులకు ఒకే చోట రుణాలు, వ్యవసాయ సంబంధిత సేవలు, సంక్షేమ పథకాల అమలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం భవనంలోని కార్యాలయ గదులను పరిశీలించి, అధికారులు రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తన్నీరు శరత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్ తదితరులతోపాటు సహకార సంఘ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం బెజ్జంకి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట ఖజానా ఖాళీ అయ్యిందని, ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటకీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండ నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. వంట గది శుభ్రత, వంటల్లో శుచి గురించి వంటవాళ్లను అడిగి తెలుసుకోవడమే కాకుండా తగు సూచనలు చేశారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

బెజ్జంకి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం భూమి పూజ చేశారు. అంతకు ముందు ఆయన ముత్తన్నపేట గ్రామంలో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నిర్ణీత గడువులోగా ఆయా సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయించాలని, పనుల నాణ్యతను పర్యవేక్షించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.

పరామర్శ

బెజ్జంకి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన జంగిటి రాజయ్య కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# 3 నెలల్లో యూసీఎఫ్ పనులు షురూ




రాబోయే 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం మంజూరు చేసిన రూ.840 కోట్ల నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులన ప్రారంభిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఆయా నిధులతో కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మించడంతోపాటు స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తామని పేర్కొన్నారు. కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పోరేటర్లతో కలిసి 47వ డివిజన్ లోని రాంనగర్ సిద్ధార్థ స్కూల్ సమీపంలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 62వ డివిజన్ శ్రీరామ బుక్ స్టాల్ లేన్ నుండి మోర్ సూపర్ మార్కెట్ వరకు రూ.98 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి(యూఐడీఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ కు మంజూరు చేసిన రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు ఈరోజు మేయర్, డిప్యూటీ మేయర్, స్థానిక కార్పోరేటర్లతో కలిసి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది. మరో 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం ఇచ్చిన రూ.840 కోట్ల నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులను కూడా ప్రారంభించబోతున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ...కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించిన 100 రోజుల్లోనే యూఐడీఎఫ్ నిధులను తీసుకొచ్చినం. మాపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం... సమస్యల్లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా.

మీకు తెలుసు. గతంలో నిధుల్లేక ఇబ్బందులు పడేవాళ్లం.. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వలేని దుస్థితి. ఇయాళ గల్లా ఎగరేసుకుని అభివృద్ధి పనులు చేయించే సత్తా కార్పోరేటర్లకు వచ్చింది. ప్రజలు ఆశీర్వదించి మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించడంతో ప్రధాని వద్దకు వెళ్లి కరీంనగర్ కు ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని కోరుతున్నాం. దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే యూసీఎఫ్ ఫండ్ ఇస్తే... ఆ జాబితాలో కరీంనగర్ కూడా చేరింది.

ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద 900 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దినం. ఇవిగాకుండా అమృత్ 1, 2 కింద 279 కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అట్లాగే అర్బన్ డెవలప్ మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్లు వచ్చినయ్. వాటితో గల్లీల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినం. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా 156 కోట్లను మంజూరు చేసింది. శరవేగంగా పనులు జరుగుతున్నాయి.

తాజాగా 840 కోట్ల యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పోరేషన్ రూపురేఖలే మారబోతున్నాయి. కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మిస్తాం. స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తాం, నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ (మోటార్, ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు) వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తాం. అభివృద్ధిలో తెలంగాణలోనే కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడంతోపాటు సుందర నగరంగా మార్చబోతున్నాం. యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ లో పార్కింగ్ సమస్య లేకుండా రూ.25 కోట్లతో శాశ్వత పరిష్కార పనులకు శ్రీకారం చుట్టినం. రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో కరీంనగర్ ను అభివృద్ధి చేస్తున్నా.

ఇక కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే... ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లు తీసుకొచ్చిన. రోడ్ల నిర్మాణం కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం. దసరా నాటికి కరీంనగర్ వరంగల్ హైవే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. అతి త్వరలో కరీంనగర్ జగిత్యాల హైవే పనులను ప్రారంభిస్తాం. గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణ పనులకు సైతం అతి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాం. రాబోయే రోజుల్లో కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా... అభివృద్ధి చేస్తా. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో అగ్రగామిగా, ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నా శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నా.

## మానేరు సీబీఎస్ఈ లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు








కరీంనగర్ పద్మనగర్‌లోని సాయి మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో బుధవారం స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. దేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో సాధారణ ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో, అదే తరహాలో విద్యార్థి ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులతో పాటు మానేరు విద్యాసంస్థల అధినేత కదారి అనంతరెడ్డి, డైరెక్టర్ కదారి సునీతా రెడ్డిలు సైతం పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడానికే పాఠశాల స్థాయిలో ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, కల్చరల్ కెప్టెన్, జనరల్ కెప్టెన్, హౌజ్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజు చాకో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వడ్డేపల్లి మల్లేశం

# వంటిల్లే ఆయుర్వేద వైద్యశాల

ప్రకృతితో మమేకమైన ఆయుర్వేద వైద్య విధానం పట్ల ప్రభుత్వాల చిన్నచూపు తగదు. వంటిల్లే ఆయుర్వేద వైద్యశాల అంటే అతిశయోక్తి కాదు. కళ్ళ ముందు కదలాడుతున్న అనేక మొక్కల్లో గల ఆరోగ్య విలువల పట్ల అవగాహన పెంచాలి.

తను తెగితే కానీ కత్తి తెగదు అన్నట్లు తను నమ్మి ఆచరించి మార్గనిర్దేశం చేయగలిగితే ఏదైనా అర్థవంతంగా ఉంటుంది. బాధ్యతాయుతమైన పాలకులే ఆయుర్వేద వైద్య విధానాన్ని అంతంత మాత్రంగా ఆమోదిస్తే అతి కష్టంగా సౌకర్యాలను కల్పిస్తే వైద్యశాలలు అరకొర మందులు సిబ్బందిక లోటుపాట్లతో వ్యవస్థను నడిపినప్పుడు ప్రజలకు ఆ వైద్య విధానం పట్ల నమ్మకం ఎలా కుదురుతుంది ?

వేల సంవత్సరాలుగా భారతదేశంలో ఆయుర్వేద వైద్య విధానం తన అస్తిత్వాన్ని చాటుకోడమే కాదు మొండి వ్యాధులను సైతం నిర్మూలిస్తున్నటువంటి తరుణంలో దానిని పెంచి పోషించడం, విస్తృత ప్రచారం చేయడం, ప్రత్యామ్నాయ విధానంగా మార్చుకోవడం ఇవాళ ప్రభుత్వ విధానంగా కొనసాగవలసి ఉన్నది. పౌరాణికంగా చారిత్రకంగా కూడా అనేక మొండి రోగాలకు ఆయుర్వేదమే కీలకంగా పని చేసినట్లు ఎన్నో కథలు ద్వారా మనం వినే ఉన్నాం.

అంతేకాదు ప్రస్తుత తరుణంలో కూడా మన కళ్ళ ముందు కదలాడుతున్నటువంటి అనేక చెట్లు, కొమ్మలు, ఆకులు, పూలు, కాయలు, పండ్లు ఎన్నో రోగాలకు నివృత్తి నివారణగా ఉపయోగిస్తున్న తరుణంలో ఒకవైపు ప్రాచీన అనుభవంతో కూడుకున్నటువంటి వైద్యులు కనుమరుగవుతూ ఉంటే ఆ వైద్య శాస్త్రాలను అధ్యయనం చేసే వాళ్ళు కూడా క్రమంగా తగ్గడం ఆందోళన కలిగించే విషయం. అకాడమిగ్గా కళాశాలలో బోధన కొనసాగుతున్నప్పటికీ అనుభవాలు జ్ఞాపకాలను కూడా రంగరించి వైద్యుల అనుభవాలను క్రోడీకరించినప్పుడు మరింత మెరుగైనటువంటి ఫలితాలను పొందడానికి ప్రజలకు నిత్య జీవితంలో అవకాశం ఉంటుంది.

## ఆయుర్వేదం పట్ల చిగురిస్తున్న ఆశలు

గత కొన్ని దశాబ్దాలుగా అనేక మొండి రోగాలకు అల్లోపతి ఇతర వైద్య విధానాలలో భారీ ఖర్చుతో పాటు అనేక వైద్య పరీక్షలు అవసరం పడడం, కాలయాపన, ఒక్కొక్కసారి పరీక్షగా సవాలుగా నిలుస్తున్న సందర్భంలో ప్రత్యామ్నాయ వైద్య విధానం అయినటువంటి ఆయుర్వేదంలో నమ్మకంగా గ్యారెంటీగా రోగాలను నిర్మూలించే లక్షణాలను గుర్తించే క్రమంలో అధికారులు వైద్యులతో పాటు ప్రజల్లో కూడా కొంత స్పృహ పెరిగిన మాట వాస్తవం. ముఖ్యంగా పత్రికల్లో యూట్యూబ్లో వృత్తి వైద్యులు, వైద్యం పట్ల అవగాహన ఉన్నవాళ్లు, ప్రకృతిని ప్రేమించే వాళ్ళు, ప్రాచీన కాలపు పెద్ద మనుషులు తమ అనుభవాలు జ్ఞాపకాలను వివిధ రకాల మొక్కలు వంటింట్లో మనం నిత్యం వినియోగించే దినుసుల్లోని పోషక విలువలను రోగాల కట్టడి లక్షణాలను విస్తృతంగా ప్రచారం చేయ డాన్ని మనం గమనించవచ్చు. ప్రకృతి పట్ల ఆసక్తి ఉన్నవాళ్లు మరింతగా ఇష్టంతో ఈ యూట్యూబ్ వీడియోలను పరిశీలించడం పోల్చుకోవడం సమస్యలను అనుభవించడం ద్వారా కొంత విశ్వాసం... ఆ విధానం పట్ల పెరుగుతున్న మాట వాస్తవం. దానికి తోడు చిన్నచిన్న రుగ్మతలను అప్పటికప్పుడే తగ్గించినటువంటి ఘనత కూడా ఈ చెట్లకు ఆకులకు కాయలకు పసర్లకు ఉన్నది. అంతెందుకు ముఖ్యంగా క్యాన్సర్ లాంటి భయంకరమైనటువంటి రోగాలకు కూడా అల్లోపతికి వైద్యంతో పాటు పారిజాతము, రావి, జామ, వంటి అనేక కషాయాలను తోడుగా వాడడం వలన మంచి ఫలితాలను గమనించినట్లు అనేకమంది రోగులు తమ అనుభవం ద్వారా తెలియజేస్తున్నారు ముఖ్యంగా స్వతంత్ర శాస్త్రవేత్త అయినటువంటి ఖాదర్ వలీ గారితో పాటుగా అనేకమంది ఆయుర్వేద వైద్యులు ప్రజల్లో పేరు ఉన్నవాళ్లు తమ చికిత్స కేంద్రాలను నడుపుకుంటూనే తాము పొందినటువంటి అనుభవాన్ని ఫలితాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసే పనిని కొనసాగించడం నిజంగా అభినందనీయం. ఉదా.డాక్టర్లు చిరుమామిళ్ల మురళీమనోహర్, మంతెన సత్యనారాయణ, మధుబాబు, చిట్టిబోట్ల మధుసూద నశర్మ, డా. వర్ధన్, వారి సిబ్బంది, వీరితో పాటు అనేక మంది కీలకంగా పనిచేస్తున్న విషయాన్ని మనం గమనించవచ్చు. అయితే ప్రజలకు ఆ అంశం పట్ల పూర్తి విశ్వాసం ఉన్నప్పుడు సొంతంగా వైద్యం చేసుకోవడం కానీ సూచనలు పాటించడం కానీ అవసరమైనప్పుడు ఆ కేంద్రాలను సందర్శించడం కానీ జరిగినట్లయితే



చౌకగా ఎలాంటి హాని లేకుండా సర్జరీలు లేకుండా మన రోగాలను మనమే తగ్గించుకునే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. కానీ అనుకున్న స్థాయిలో ప్రభుత్వాలు మాత్రం ఈ వైద్యంను విస్తృతంగా ప్రచారం చేయడంలో విఫలమైన దాఖలాలే ఎక్కువగా ఉన్నాయి.

## ఆయుర్వేదం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం

స్వదేశీ వైద్య మైనటువంటి ఆయుర్వేదం పట్ల ప్రభుత్వాలకు బాధ్యతారాహిత్యం తగదు. ఎందుకంటే ఇప్పటికీ సాంక్షన్ అయినటువంటి దవాఖానలు సిబ్బంది భవనాలు ఉన్నటువంటివే రోజురోజుకు పాఠశాలలను మూసివేసినట్లుగా క్రమంగా మూసివేతకు గురవుతున్న విషయాన్ని మనం గమనించాలి. ఆ రకొ ర సిబ్బంది వసతులు భవనాలతో కొంతమంది మరింత మెరుగైన ఉద్యోగం కోసం దీర్ఘకాలిక సెలవులు పెట్టడం ప్రభుత్వాలు కూడా ఛాలెంజ్ గా తీసుకోకపోవడం వలన క్రమంగా ఆయుర్వేద వైద్యం పరిమితమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ వైద్య విధానాన్ని కాపాడుకోవడంతో పాటు ప్రజల రోగాలను నివృత్తి చేయడానికి ఆస్కారం ఉంటుంది. పట్టణాలలో కూడా వీటి కేంద్రాలు అవసరమే కానీ ఆధునిక ఆకర్షణ పోక డలో పెద్దపెద్ద మెరుగైన వైద్యశాలల పట్ల ప్రజలకు ఉన్నటువంటి నమ్మకాన్ని సొమ్ము చేసుకుంటున్న టువంటి పెట్టుబడిదారీ ప్రైవేట్ కార్పొరేటు వైద్యశాలలు ప్రజల మెదల్ల లోకి ఆయుర్వేదం హోమియో లాంటివి చొరబడకుండా కట్టడి చేస్తున్న విషయాలను కూడా మనం గమనించవచ్చు. తద్వారా ప్రజలు సంపాదించిన సొమ్ములో అగ్ర భాగం ప్రైవేటు వైద్యశాలలకే ఖర్చు చేయవలసి రావడంతో ప్రజల కొనుగోలు శక్తి భారీగా తగ్గి పేదరికం మరింత పెరిగిపోతున్నది. పేదరిక నిర్మూలన, ఉపాధి హామీని అమలు చేసే క్రమంలో ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని కూడా ప్రాతిపదికగా తీసుకున్నప్పుడు అందుకు ఆయుర్వేద వైద్యాన్ని వినియోగించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు మెరుగైన ఫలితాలను ప్రజలు పొందడానికి ఆస్కారం ఉంటుంది. అనేక భయంకరమైనటువంటి రోగాలకు కూడా శాస్త్రీయ పద్ధతిలో చికిత్స అందించగలిగితే మెరుగైన ఫలితాలు ఉన్నట్లు మనకు అనేక దృష్టాంతాలు ఉన్నాయి. ఇతర వైద్య విధానాలకు మించిన స్థాయిలో ఆయుర్వేదాన్ని పెంచి పోషించవలసిన ప్రభుత్వాలు తమ సామాజిక బాధ్యతను మరింత గుర్తించినట్లయితే సులభంగా ఇంటి దగ్గరే ప్రకృతిలోనే పెద్దగా ఖర్చు లేకుండా ఇబ్బంది పడకుండా ఆపరేషన్లు అవసరం లేకుండా ఎన్నో రోగాలను నయం చేసుకోవడానికి అవకాశం ఉంది. ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోవడం లేదంటే ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యం, ప్రజల యొక్క బాధ్యతారాహిత్యం, ఆయుర్వేదాన్ని నమ్మకపోవడం లేదా ప్రైవేటు వైద్యశాలల పట్ల వ్యామోహం కూడా ఈ ఆయుర్వేద వైద్య విధానం క్రమంగా కనుమరుగు కావడానికి ప్రధాన కారణాలు. ఆయుర్వేదాన్ని కాపాడుకుందాం ఆయురారోగ్యాలతో ఉందాం! చౌకగా వైద్యాన్ని గడపగడపకు చేరవేద్దాం వంట ఇంటిలో పోపుల డబ్బాలో ఉన్న ప్రతి ఐటమ్ కూడా ఆయుర్వేదంలో భాగమే. మనకు తెలవకుండా మన కళ్ల ముందున్న ప్రతి మొక్క కూడా రోగ నివారణ ఔషధమే! అర్హులైన వైద్యులతో ఆయుర్వేదం అందుబాటులో ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేద్దాం.

